

8లో..

## పకడ్బందీగా బడిబాట

- విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యం
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 213
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
మే 23, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




4లో..

## రక్తదానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

- ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు రక్తదానం చేయాలి
- వైద్యురాలిగా నాకు రక్తం విలువ తెలుసు
- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



8లో..

## ఈపాస్ మిషిన్ల ద్వారానే ఎరువుల విక్రయాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- జిల్లాలో 171 మిషిన్ల పంపిణీ



8లో..

## 210 కిలోల ఎండు గంజాయి పట్టివేత

- దీని విలువ రూ.1.05 కోట్లు
- పోలీసుల అదుపులో నలుగురు
- పరారీలో మరో ముగ్గురు



- సైకిల్ ట్రాక్ పేరిట రూ.1.20కోట్లు వృథా
- పలు ప్రాంతాల్లో ధ్వంసం
- విరిగిపోయిన బోలార్డ్ లు
- పార్కింగ్ అడ్డాలుగా మారిన వైనం

# ట్రాక్ తప్పింది

వివరాలు2లో..




ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ నేడు పార్కింగ్ అడ్డాలుగా ఎలా మారాయి ?

ప్రజా ధనం వృథా చేయడంలో వరంగల్ మహా నగర పాలక సంస్థ పాలకవర్గం, అధికారులకు మరెవరూ సాటి రారని మరోసారి నిరూపితమైంది. ప్రజల అవసరాలను గుర్తించకుండా, డివిజన్లలో మౌలిక వసతులు కల్పించకుండా ఆర్భాటాలకు పోయి కోట్ల రూపాయలు వృథా చేయడం వారికి పరిపాటిగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే నగరంలో కొన్ని పనులను కేవలం వారి పర్సంటేజీల కోసమే చేపడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఇదే కోవలోకి నగరంలో నాలుగు కిలోమీటర్ల మేర ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ వచ్చి చేరిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అటు పర్యావరణ పరంగా.. ఇటు ఆరోగ్య పరంగా మేలు కలిగించాలన్న లక్ష్యంతో ఎంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ నేడు పార్కింగ్ అడ్డాలుగా మారాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో దుకాణ దారులే వీటిని ధ్వంసం చేసినా పట్టించుకునేవారే కరువయ్యారు. వరంగల్ స్మార్ట్ సిటీలో భాగంగా చేపట్టిన 'సైకిల్ ఫర్ చేంజ్ చాలెంజ్' పోటీలో టైటిల్ సాధించి అగ్రగామి నగరాల సరసన నిలిచినప్పటికీ ఈ ట్రాక్ ను ఉపయోగించేవారే లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. ప్రజలను సైక్లింగ్ వైపు మళ్లించేలా చైతన్యం తేవడంలోనూ బల్దియా పూర్తిగా విఫలమైంది.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



# ట్రాక్ తప్పింది

- సైకిల్ ట్రాక్ పేరిట రూ.1.20కోట్లు వృథా
- పలు ప్రాంతాల్లో ధ్వంసం
- విరిగిపోయిన బోలార్డ్ లు
- పార్కింగ్ అడ్డాలుగా మారిన వైనం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ ఆరంభ శూరత్వనే అన్న చందంగా మారింది. రూ.1.20 కోట్లతో నగరంలోని కాజీపేట నుంచి ఫాతిమా నగర్ మీదుగా కలెక్టరేట్ వరకు సుమారు నాలుగు కిలో మీటర్ల మేర ఏర్పాటు చేసిన సైకిల్ ట్రాక్ నేడు పూర్తిగా నిరుపయోగంగా మారింది. ట్రాక్ నిర్మించిన తొలి నాళ్లలో అప్పటి బల్దియా కమిషనర్ వీపీ గౌతమ్ సైకిల్ పైనే కార్యాలయానికి వచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఆయన ప్రతి రోజు మధ్యాహ్నం సైకిల్ పైనే సీసీ కార్యాలయం నుంచి బల్దియా ప్రధాన కార్యాలయానికి వచ్చే వారు. ఆయన బదిలీపై వెళ్లిన తర్వాత అప్పటి ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ కూడా పలు మార్లు కౌన్సిల్ సమావేశాలకు కైకిల్ పైనే వచ్చి దాని ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు.

### అంతా సైలెంట్..

పర్యావరణ పరంగానే కాకుండా ఆరోగ్య పరంగాను మేలు చేసే సైక్లింగ్ పై ప్రజల్లో చైతన్యం కల్పించడం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని అందరూ భావించారు. సైక్లింగ్ చేసే వారికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాక్ ను వినియోగించుకోవాలంటూ ఉపన్యాసాలు దంచారు. సైకిల్ ట్రాక్ పైకి వాహనాలు వస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు. ఇది మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. ఆ తర్వాత యథా రాజా తథా ప్రజా అన్నట్లుగా మారిపోయింది. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు బల్దియా



అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. దీంతో నగరంలో నాలుగు కిలో మీటర్ల పరిధిలో విస్తరించిన సైకిల్ ట్రాక్ నిరుపయోగంగా మారాయి.

### విస్తరణ మరిచారు..

వరంగల్ స్మార్ట్ సిటీలో భాగంగా మొదటి విడతలో నాలుగు కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ నిర్మించిన అధికారులు రెండో విడతలో మరో నాలుగు కిలో మాటర్లు నిర్మిస్తామంటూ హామీ ఇచ్చిన అది కాగితాలకే పరిమితమైంది. దీంతో కొత్తగా ట్రాక్ విస్తరణను పూర్తిగా మరిచిపోవడంతోపాటు పాత ట్రాక్ పై శ్రద్ధ పెట్టకపోవడంతో అది నిరుపయోగంగా మారింది. కాజీపేట నుంచి హనుమకొండ కలెక్టరేట్ వరకు ఉన్న సైకిల్ ట్రాక్ ను దుకాణదారులే తొలగించిన దాఖలాలు ఉన్నా పట్టించుకునేవారే కరువయ్యారు. అన్ని ప్రాంతాల్లో సైకిల్ ట్రాక్ ఆక్రమణకు గురైంది. ఈ ట్రాక్ లోనే వారి వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఇష్టారీతిగా ధ్వంసం చేశారు. దీంతో రెండు మీటర్ల వెడల్పుతో నాలుగు కిలో మీటర్లు వేసిన సైకిల్ ట్రాక్ నేడు పూర్తిగా నిరుపయోగంగా మారింది.

### అవగాహన కల్పించాలి..

ప్రజల్లో సైకిల్ తొక్కడం వల్ల ఒనగూరే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన గ్రేటర్ అధికారులు, సిబ్బంది పూర్తిగా విఫలమయ్యారు. దీంతో నగరంలో సైకిల్ ట్రాక్ ఉన్న సంగతిని కూడా ప్రజలు మరిచిపోయే స్థితికి చేరుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆరోగ్యానికి సైక్లింగ్ అన్న నినాదంతో ప్రజలు సైకిల్ ట్రాక్ ను వినియోగించుకునేలా అవగాహణ కల్పించాల్సిన బాధ్యత నగర పాలక సంస్థ అధికారులపై ఉంది.



# మొక్కలు పర్యవేక్షించే బాధ్యతలు ఎస్ హెచ్ జీలకు

- ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి
- అమృత్ మిత్ర 2.0 లో భాగంగా మూడు చెరువుల్లో అమలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మొక్కలు నాటడంతోపాటు వాటిని పర్యవేక్షించే బాధ్యతలను మహిళా సంఘా (ఎస్ హెచ్ జీ) లకు బాధ్యతలు అప్పగించనున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి ప్రకటించారు. శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని బట్టుపల్లి కోట చెరువు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, నగర మేయర్ తోపాటు కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అమృత్ మిత్ర 2.0 లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నగరంలోని మూడు చెరువులను మొక్కలు నాటి సంరక్షించే విధంగా ఎంపిక చేసిన నేపథ్యంలో 'విమెన్ ఫర్ ట్రీస్' (చెట్ల కొరకు మహిళలు) లో భాగంగా చెరువును సందర్శించడం జరిగిందన్నారు. నగరంలో చిన్న వడ్డేపల్లి చెరువు, రంగ సముద్రం చెరువు, బట్టుపల్లి కోట చెరువులను ఎంపిక చేశారని ఒక్కో చెరువు పరిధిలో వెయ్యి మొక్కల చొప్పున మొత్తం మూడు వేల మొక్కలను స్వయం సహాయక బృంద మహిళలు నాటి సంరక్షించాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న మొక్కలను నాటి సంవత్సర కాలం పాటు సంరక్షిస్తారని ఇందుకోసం ఎంపిక చేసిన మూడు ఎస్ హెచ్ జీ బృందాలకు కేంద్ర ప్రభుత్వం నెల వారీగా ఆర్థిక సహకారం అందిస్తుందని మొక్కల సంరక్షణలో మహిళలను భాగస్వాములను చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓలు రమేష్ లక్ష్మారెడ్డి, టీఎంసి.రమేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రియాంక, ఎస్ హెచ్ జీ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగాన్ని గాలికొదిలేశారు

- గురుకుల ఇంటర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ఏ స్టాలిన్

**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేక సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికొదిలేశాయని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ఏ స్టాలిన్ విమర్శించారు. శుక్రవారం బాలసముద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ఏ స్టాలిన్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్ఏ స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్రలను అమలు చేస్తున్నారని దానిలో భాగమే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో విద్యా కార్పొరేటీకరణ, విద్యాకేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్య లో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఉట్కూరి ప్రణీత్ గౌడ్, భాషబోయిన సంతోష్, రాష్ట్ర నాయకులు జేరిపోతుల జనార్ధన్, దిడ్డి పార్థసారథి, చైతన్య, కుమ్మరి సాగర్, వి. ఆంజనేయులు, వెంకటేష్, చరణ్, భాను ప్రసాద్ పాల్గొన్నారు.





# బాంజీపేటలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

**పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** రఘునాథపల్లి మండలం బాంజీపేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో భాగంగా గ్రామ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ దేవతల కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామస్తులందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. గ్రమ దేవాతలకు నిర్వహించిన జలాభిషేకంలో కడియం పాల్గొన్నారు. బందిల్లో నీటితో మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, మే 23, 2025

# మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

- బూటకపు ఎన్ కౌంటర్లు ఆపాలి
- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మతోన్మాదానికి వ్యతిరేకంగా జనసేవా దళ్ కార్యకర్తలు పోరాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. జనసేవా దళ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలు ఈ నెల 26 నుంచి 31 వరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరుగుతున్న నేపథ్యంలో శిక్షణ శిబిరాలు విజయవంతం చేయాలని వరంగల్ శివనగర్ లోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, సీపీఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా, పనాస ప్రసాద్, జనసేన రాష్ట్ర నాయకులు బోయినీ అశోక్, మారెపాక అనిల్ కుమార్, దండు లక్ష్మణ్, బుస్సా రవీందర్, కందిక చెన్నకేశవులుతో కలసి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో మత ఉన్మాదం పెరిగిపోయి దేశ సమైఖ్యతకు ముప్పు వాటిల్లే ప్రమాదముందని, ఇలాంటి వాటిని ఎదుర్కోవటానికి జనసేవా దళ్ కార్యకర్తలు ముందుండాలని కోరారు. జనసేవాదళ్ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడానికి మే 26 నుంచి 31 వరకు రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో 6రోజుల పాటు యువతకు సామాజిక సేవ, ప్రజలు విపత్కర పరిస్థితిలో ఉన్నపుడు, వరదలు, అగ్ని ప్రమాదాలు, రైలు ప్రమాదాలతో పాటు జాతరలో ప్రజలకు సేవలు అందించే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను లేకుండా చేస్తామని అమాయక గిరిజనులను హతమారుస్తున్నారని, మావోయిస్టులు చర్చలకు వస్తామన్నా వారితో చర్చించకుండా బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారన్నారు. అడవి సంపదను అంతా కూడా ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా కట్టబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితమైన విధానాలను అవలంబిస్తున్నదన్నారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని, ఇప్పటికైనా మావోయిస్టులతో చర్చలు జరిపి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

### కమిషనర్ శాంతి కుమార్

### జేసీబీ, రెండు వాటర్ ట్యాంకర్ల అందజేత



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** స్థానిక మున్సిపాలిటీకి కొత్త జేసీబీ, రెండు స్వచ్ఛ ఆటోస్ వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫిఫ్టీన్ ఫైనాన్స్ నిధులతో నూతన జేసీబీని, రెండు స్వచ్ఛ ఆటోస్, ఒక వాటర్ ట్యాంకర్ స్పెషల్ ఆఫీసర్, అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో ఆమోదం పొందిన తర్వాతనే కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగిల్ కటింగ్ పైప్లైన్ల లీకేజీలు, డంపింగ్ యార్డు నిర్వహణకు కచ్చా డ్రైన్, నూతన పైపులైన్ నిర్వహణకు ఉపయోగపడుతుందని జేసీబీని కొనుగోలు చేసినట్లు తెలిపారు. వీటిని సీడీఎంఏ అప్రూవల్ పొందిన హాకా నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా వీటిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, పట్టాభి కనకరాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ పల్లం పద్మ

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్ లోని గాయత్రీ నగర్ లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి రోడ్డు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు కార్పొరేటర్ ను సన్మానించడం జరిగింది. గాయత్రీ నగర్ లో ప్రజలకు ఈ రోడ్డు చాలా ఉపయోగపడుతుందని, అదేవిధంగా కాంట్రాక్టర్లకు రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో మాజీ కార్పొరేటర్ నాగపురి సంజయ్ బాబు, నరికే శ్రీను, రమేష్, గాయత్రి నగర్ కి చెందిన స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపార రంగాల్లో మహిళలు దూసుకెళ్లాలి

- కార్పొరేటర్లు గుండు చందన, పోషాల పద్మ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వ్యాపార రంగాల్లో కూడా మహిళలు ముందుండి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని 42వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మస్వామిలు అన్నారు. శుక్రవారం రంగషాయిపేటకు చెందిన కేదాసి దివ్య ఏర్పాటు చేసుకున్న స్కై ఫ్యాషన్స్ (రెడీమేడ్ బట్టల షాపు) మెన్స్ జోన్, నవీన్ కిరాణం షాప్ లను ముఖ్య అతిథులుగా విచ్చేసిన 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ 41 డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మస్వామిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ పోషాల పద్మ స్వామిలు మాట్లాడుతూ కేదాసి దివ్య ఒక మహిళ అయి ఉండి స్వయంశక్తితో వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయమన్నారు. ఈమె ప్రారంభించిన వ్యాపారాలు అభివృద్ధి చెందాలని తద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. మన ప్రాంతంలోని మహిళలందరూ కూడా స్వయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారి వారి ఆశయాలకు అనుగుణంగా వ్యాపార రంగాలలో కూడా ముందుకు వెళ్లాలని కోరారు. కేదాసి దివ్య ఏర్పాటు చేసుకున్న ఈ షాపులలో దివ్య ఫ్యాషన్స్ (లేడీస్), స్కై ఫ్యాషన్స్ (జెంట్స్) మెన్స్ జోన్, వారి భర్త దివంగత నవీన్ పేరుమీద పెట్టిన కిరాణం షాపులలో ప్రజలందరూ కొనుగోలు చేసి ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా కేదాసి దివ్యను అభినందిస్తూ గుండు చందన పూర్ణచందర్ ఆమెను శాలువాతో సత్కరించినారు. అనంతరం అతిథులందరినీ కూడా కేదాసి దివ్య శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్దన్, పద్మశాలి సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్, పోపా ప్రతినిధి రాజగోవిందు, పాత్రికేయులు రావుల నరేష్ లతో పాటు ఊరుగొండ కళ్యాణి, కేదాశి కవిత శ్రీనివాస్, కేదాసి పావని కిరణ్, రిటైర్డ్ ఎస్సై రవీందర్, గుండు బాబురావు, వనం వేణు, గండ్రాతి కుమార్, మండల సురేష్, బత్తిని రవి, కేదాసి ప్రవీణ్, అనుమాండ్ల రమేష్, వనం శ్రీధర్, వనం సత్యం, సోమ లక్ష్మి, బజ్జూరి సురేఖ, షేర్ల అమరావతి, శంకేసి రాధిక, భవాని తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యంపై చిత్తశుద్ధితో ఉన్నాం

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల, పరిస్థితి బాగోలేక ఇబ్బందుల పాలైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ, మండల, వీణవంక, ఇల్లంతకుంట మండలాలకు చెందిన 86 మంది లబ్ధిదారులకు రూ.30,44,000 విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు చెక్కులను వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని, తమ దగ్గరికి వచ్చిన వెంటనే చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలాలకు చెందిన మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షుడు, ఇల్లంతకుంట దేవాలయ చైర్మన్, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ వాయిస్, కొత్తవాడ :** వరంగల్ లోని కొత్తవాడ పద్మశాలి వెల్ఫేర్ కమ్యూనిటీ హాల్ లో వడ్డేబోయిన లక్ష్మీ నరసింహ–సంధ్యారాణి ప్రథమ పుత్రుడు వడ్డేబోయిన రణధీర్ –శ్రీ అనిల వివాహ వేడుకలకు హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎంజీఎం ఎస్ఎన్ సీయూ డాటా ఎంట్రీ ఆపరేటర్ బి.మురళీ మోహన్, సీహెచ్ పృథ్వీరాజ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్యామ్ సుందర్, ఆరోగ్య శ్రీ డాటా ఎంట్రీ ఆపరేటర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యానికి ఖర్చయిన మొత్తానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించేందుకు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యకు లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా వారికి నేడు మంజూరు చెక్కులను అందజేశారు. సుమారు రూ. 10 లక్షల విలువ చేసే చెక్కులను శుక్రవారం ఖిలా వరంగల్, మండి బజార్, దేశాయిపేట, కాశీబుగ్గ, కరీమాబాద్, ఉర్సు ప్రాంతాలకు చెందిన 20 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నివాసంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష–శ్రీమాన్, కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్, జిల్లా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, మాజీ కార్పొరేటర్లు జన్ను అరుణ్, తాత్తరి లక్ష్మణ్, బిల్ల శ్రీకాంత్, దామెర సర్వేషం, జన్ను రవి, దూపం సంపత్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు, సీనియర్ కాంగ్రెస్ నేతలు తాహేర్, కరాటే ప్రభాకర్, భైరబోయిన చంద్రమౌళి, బోలుగొడ్డు శ్రీనివాస్, బండ్ల సురేందర్, జింజిరాల వేణు, మార్త ఆంజనేయులు, పెండ్యాల కొమురయ్య, ఇమ్రాన్, క్యాతం వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఖర్చు తగ్గించాలి

## హౌసింగ్ పీడీ రవీందర్



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో జరిగిన మండల స్థాయి కమిటీ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్దిదారులకు అధిక ఖర్చు పడకుండా చూసే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారమే జరగాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ డీఈ, ఎంపీడీఓలతో పాటు జిల్లా కలెక్టర్ కూడా ఈ నిర్మాణాలను పర్యవేక్షిస్తారని ఆయన తెలిపారు. అలాగే, నిర్మాణ పనుల్లో ఎలాంటి అవకతవకలు జరిగితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా తనిఖీలు నిర్వహించి సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పరకాల లేబర్ అధికారి జి. వినోద్ కుమార్, హౌసింగ్ ఏఈ ఆకాంక్ష, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ను కలిసిన రేషన్ డీలర్లు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ జి.రవీందర్ రెడ్డిని మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం తరుపున డూప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం సర్వేశం, ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్, రేషన్ డీలర్లు చిదిరిక సుమలత రమేష్, అరుణ్ కుమార్, రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పాత వారికే ప్రాధాన్యం

## ఓరుగంటి కృష్ణ ఎన్నికతో సంకేతం

**వరంగల్ వాయిస్, గణపురం:** అధికార కాంగ్రెస్ పార్టీ ఇటీవల నిర్వహించిన గ్రామ కమిటీ ఎన్నికల ద్వారా పార్టీకి మొదటి నుంచి నిబద్ధతతో పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తున్న సంకేతం ఇచ్చింది. గణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఓరుగంటి కృష్ణను ఎన్నిక చేయడం ఇందుకు నిదర్శనంగా మారింది. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్ నుంచి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే, వారు గతంలో టీఆర్ఎస్‌లో అనుభవించిన అధికార ప్రాధాన్యతను ఇక్కడ కూడా కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్‌లో గతంలో నుంచే ఉంటూ సేవలందించిన కార్యకర్తలు గమనించదగ్గ స్థితిలో ఉన్నారు. కొత్తగా వచ్చినవారికి ప్రాధాన్యత పెరుగుతోందన్న భావనతో పాత కార్యకర్తలు నిరుత్సాహానికి లోనవుతున్నారు. అయితే ఈసారి గ్రామ కమిటీ ఎన్నికల సందర్భంగా ఓరుగంటి కృష్ణకు అధ్యక్ష పదవిని కట్టబెట్టడం ద్వారా పార్టీ తన తీరును స్పష్టంగా చూపించింది. ఇది మొదటి నుంచే పార్టీకి అంకితంగా పని చేసిన వారికి భవిష్యత్తులో మరింత అవకాశాలు వస్తాయన్న సంకేతంగా పలువురు భావిస్తున్నారు. అయితే మరోవైపు, కాంగ్రెస్‌లోకి కొత్తగా చేరిన వారిలో ప్రజలతో బలమైన సంబంధాలు కలిగి ఉన్న నాయకులకు కూడా పదవులు దక్కే అవకాశం ఉంటుందని భావన పార్టీ వర్గాల్లో ఉంది.

# కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

## ◆ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కమ్యూనిటీ మధ్యవర్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బి నిర్మల గీతాంబా పిలుపునిచ్చారు. గురువారం ఉదయం న్యాయమూర్తి వరంగల్ లోని దయానంద్ కాలనీ, శాయంపేట లోని పోతన గ్రంథాలయాలలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కుటుంబ సభ్యుల మధ్య గాని ఇద్దరు వ్యక్తుల మధ్య గాని మధ్య వచ్చే వివిధ రకాల తగాదాలను కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. న్యాయ రంగానికి సంబంధించిన సంస్థలు కాకుండా కమ్యూనిటీ మీడియేటర్లతో వివాదాలను పరిష్కరించడానికి గల కారణాన్ని న్యాయమూర్తి వివరించారు. కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో న్యాయమూర్తులు ఉండరు కాబట్టి అక్కడ ఒకవేళ వివాదం పరిష్కారం కానట్లయితే తిరిగి వివాదం కోర్టుకి వచ్చినప్పుడు కమ్యూనిటీ మీడియేటర్ల ముందు వ్యక్తులు మాట్లాడిన అంశాలు కోర్టుకు తెలియదు కాబట్టి, నిస్పాక్షికమైన తీర్పు వెలువరించటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వివాదంలో ఉన్న వ్యక్తులు కమ్యూనిటీ మీడియేషన్ వ్యవస్థలను నిర్భయంగా వినియోగించుకోవచ్చన్నారు. ఈ మీడియేషన్ విధానంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు ఆయా కమ్యూనిటీలకు సంబంధించిన పెద్దవారై ఉంటారు కాబట్టి, వారి అనుభవంతో వివాదాలను పరిష్కరిస్తారని ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఈ విధంగా కమ్యూనిటీ మీడియేషన్



లో పరిష్కారమైన వివాదాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లోక్ అదాలత్ అవార్డు జారీ చేయిస్తామన్నారు. ఈ అవార్డుకు అప్పీలు ఉండదని, ఇది అంతిమమైన తీర్పు అన్నారు. కమ్యూనిటీ మీడియేషన్ లో వివాదాన్ని తీసుకురావడానికి కానీ పరిష్కరించుకోవటానికి కానీ ఎటువంటి ఖర్చు ఉండదని, అచ్చటి సేవలు అన్ని ఉచితమేనని న్యాయమూర్తి తెలిపారు. వివాదంలో ఉన్న ఇరుపక్షాల వారితో సుహృద్భావ వాతావరణంలో మాట్లాడి వారి అంగీకారంతోనే రాజీకి ప్రయత్నిస్తారన్నారు. ఈ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్లలో సేవలు అందించిన మధ్యవర్తులను కోర్టులలో సాక్షానికి పిలవరాదని, మధ్యవర్తిత్వానికి సంబంధించిన అంశాలు గుప్తంగా ఉంచబడతాయని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి ఎం.సాయికుమార్, దయానంద్ కాలనీ మధ్యవర్తిత్వ కేంద్ర మెడియేటర్లు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ఏ.రాజేంద్ర ప్రసాద్, జి.జగ్గారావు, ఎస్.సత్యనారాయణ, ఆయా ప్రాంతాల కమ్యూనిటీ మీడియేటర్లు, కాలనీ వాసులు మీసాల ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, దీనా అశోక్, వసుందర, షాకీరా, అరుణ, సుభాషిణి, రాణి వెంకటేశ్వర్లు, రాజేష్, మస్తాన్ పాల్గొన్నారు.

# సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

## ◆ రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగిన శ్రమజీవుల కార్మిక రైతు కూలీల పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నేదునూరి జ్యోతి తెలిపారు. ఈనెల 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సీపీఐ రెండవ మహాసభ హసన్ పర్తి మండల కేంద్రంలో జరుగుతుందని, 26న హసన్ పర్తిలో జరిగే ప్రజా ప్రదర్శన బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున హసన్ పర్తి మండలం వంగపాడు గ్రామంలో దోమ రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం భూస్వామ్యం ఫాసిజం రాజ్యమేలుతుందని ధ్వజమెత్తారు. మావేశానికి ముందు మహాసభల గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి మాట్లాడుతూ హసన్ పర్తిని శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలని, హసన్ పర్తిలో వంద పడకల ప్రాంతీయ వైద్యశాలను



ఏర్పాటు చేయాలని, డిగ్రీ కళాశాలను, పాలిటెక్నిక్ కళాశాలను, నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల సీపీఐ కార్యదర్శి, సీపీఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి, వంగపాడు గ్రామ శాఖ కార్యదర్శి దోమ రాకేష్ సహాయ కార్యదర్శులు దోమ మధున, మంద జ్యోతి, దాసు, మంద రమేష్, సంగి అనిల్, పసుల శ్రీనివాస్, దోమ సరోజ, మంద స్వరూప, దోమ భారతి, దోమ రజిత, మంద సుధాకర్, దోమ రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్

## ■ నూతన భవనానికి భూమిపూజ

**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి శుక్రవారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డా. కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షురాలు పి.ప్రావీణ్య, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డా.పి. విజయచందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు సంయుక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ"రెడ్ క్రాస్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి. రక్తాన్ని సేకరించి భద్రపరచడమే కాకుండా, ప్రమాదాల సమయంలో, ప్రసవాల్లో, థలసేమియా బాధితులకు ఇది ప్రాణ రక్షక సాధనంగా నిలుస్తుంది. ప్రతి ఒక్కరూ కనీసం మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి. అలాగే కౌమార దశ బాలికల కోసం అవసరమైన ఐరన్ మాత్రలను అందించే కార్యక్రమం ప్రారంభించాలని సూచించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరిపూర్ణ సామాజిక మార్పు కోసం యువతను స్ఫూర్తిదాయక మార్గంలో నడిపించాలన్నారు. మత్తుపదార్థాల వాడకాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో



కృషి చేయాలన్నారు. ఈ భవన నిర్మాణానికి, రెడ్ క్రాస్ సేవలకు నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటాదని తెలిపారు. రెడ్ క్రాస్ చైర్మన్ డా. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ బ్లడ్ స్టోరేజ్ భవనాన్ని రూ. 1.5 కోట్లు అంచనా వ్యయంతో నిర్మిస్తున్నాం. ఇది సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, బొమ్మినేని పాపిరెడ్డి (ట్రెజరర్), సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, డా.మాగంటి శేషుమాధవ్, డా.సంధ్యారాణి, బిల్లా రమణారెడ్డి, శాశ్వత సభ్యులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, పోలీసు అధికారులు, మున్సిపల్ ప్రతినిధులు, ఇతర పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

- విత్తనాలను అధిక ధరలకు విక్రయించొద్దు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ :** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, విత్తనాలకు అధిక ధరలకు విక్రయించరాదని, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్  పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలోని ఈరవెన్ను, గూడూరు గ్రామాల పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, కొనుగోళ్ల రిజిస్టర్ లను, వడ్లు తూర్పారపట్టే విధానాన్ని తనిఖీ చేశారు. రైతుల నుంచి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన ఈ రెండు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి, మిల్లులకు తరలించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అలాగే కేంద్రంలో ఉన్న రైతులతో మాట్లాడారు. కేంద్రానికి ధాన్యాన్ని తీసుకొచ్చి ఎన్ని రోజులు అయింది? తేమ శాతం ఎంత ఉంది? కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా? వడ్ల తూకం సరిగా వేస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం అదే మండల (పాలకుర్తి) కేంద్రంలో ఉన్న ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం, అలాగే శ్రీ సుధ ఫెర్టిలైజర్స్ దుకాణాలను సందర్శించి, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో విత్తనాల క్రయవిక్రయాల రికార్డులు, కంపెనీల పత్రాలు, విత్తన ప్యాకెట్లపై లేబుల్స్, వ్యాపార లైసెన్స్, కొనుగోళ్ల రిజిస్టర్ లను, స్టాక్ నిల్వలతో కూడిన ధరల పట్టిక బోర్డును పరిశీలించారు. రైతులు అధీకృత విత్తన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని, విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత విధిగా రైతు సంతకంతో కూడిన రసీదును ఇవ్వాలన్నారు. విత్తనాలను అధిక ధరలకు విక్రయించరాదని, అలా చేస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తదనంతరం స్థానిక మండలంలోని బమ్మెర గ్రామ పరిధిలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ క్రమంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల క్షేత్రస్థాయి ధ్రువీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, పక్కా సమాచారం సేకరించాలని, అర్హులను పారదర్శకంగా గుర్తించాలని, వారి వివరాలను ఆన్ లైన్ లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ఐ రాకేష్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ శిక్షణ శిబిరం తనిఖీ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి గయపు లింగారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని జిల్లా మానిటరింగ్ అధికారి టి.సుజన్ తేజ తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే అంతిమ లక్ష్యంతో, తమ బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి శిక్షణను ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. శిక్షణ కార్యక్రమంలో 90మంది ఉపాధ్యాయులు హాజరు కాగా, వీరితో పాటు రిసోర్స్ పర్సన్స్ కిషోర్, నాగేశ్వరరావు, వీరేందర్, శ్రీధర్, ప్రసాద్  రాజు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్, మండల్ రిసోర్స్ సెంటర్ సిబ్బంది ఉన్నారు.

# పంట మార్పిడితో రైతులకు సుస్థిర ఆదాయం



**వరంగల్ వాయిస్, నడికూడ :** రైతులు వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేల సారాన్ని సహజసిద్ధంగా పెంచే పద్ధతులను అవలంబించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం నడికూడ మండల రైతు వేదికలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.మధు, డాక్టర్ వై.హరి ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. రశీదులను భద్రపరచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని, పంట మార్పిడితో సుస్థిర ఆదాయాన్ని పొందాలన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్ మాట్లడుతూ తొలకరి వర్షాలకు జీలుగ, పెసర్లు, వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడం వలన నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు మాదారపు రామకృష్ణ, జోరు ప్రశాంత్, కిన్నెర చికిత, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు  రైతులు పాల్గొన్నారు.

# వైద్య నిపుణుల సూచనలు పాటించాలి



**వరంగల్ వాయిస్, రేగొండ:** "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నినాదంతో ప్రజలు ముందుకు సాగాలని రేగొండ తహసీల్దార్ శ్వేతా రెడ్డి పిలుపునిచ్చారు. రేగొండ మండలంలోని రంగయ్యపల్లి, రేగొండ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మెగా శిబిరంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. స్థానిక సెకండ్ ఎస్సై ఎండీ షాఖాన్ మాట్లాడుతూ, ఈ ఆరోగ్య శిబిరాల్లో వైద్య నిపుణులు అందించిన సూచనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా అనుసరించాలన్నారు. ఈ ఆరోగ్య శిబిరాన్ని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో, ఏకశిలా లయన్స్ క్లబ్ ఐ విజన్, మెడికవర్, శరత్ ఐ విజన్ హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించాయి. సంఘం క్షేత్ర సిబ్బంది లంసాని రమాదేవి, అల్లం విజయలక్ష్మి శిబిర ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 456 మందిని పరీక్షించి ఉచితంగా మెడిసిన్స్ అందించారనీ, ప్రజలు ఇలాంటి శిబిరాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుమూల శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూన్నం లక్ష్మి-రవి, నవచైతన్య పాలకవర్గ సభ్యులు దోపతి సమ్మిరెడ్డి, గ్రామ కార్యదర్శి జీవిత, తూర్జ రాణి, మెడికవర్ హాస్పిటల్ నుంచి సందీప్ (కార్డియాలజిస్ట్), ఎండి (సర్జన్), డాక్టర్లు లావణ్య, సంధ్యారాణి (జనరల్ సర్జన్), కోఆర్డినేటర్ నిరంజన్, రాజు, పి.యు. సిబ్బంది, గ్రామ క్షేత్ర కార్యకర్తలు తోటకూర సుజాత, విజయలక్ష్మి, శ్రీహరి, మహేష్, చాంద్ పాషా, గీత, రాకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మళ్లీ మానవత్వాన్ని చాటుకున్నారు. పరకాల పర్యటనలో భాగంగా హనుమకొండ నుంచి పరకాలకి వెళ్తుండగా, దామెర మండలం సైలని బాబా దర్గా సమీపంలో జరిగిన బైక్ ప్రమాదాన్ని చూసి వెంటనే స్పందించారు. తన వాహనాన్ని ఆపి సంఘటన స్థలాన్ని పరిశీలించిన డా. కావ్య, తీవ్రంగా గాయపడిన బాధితులకు తక్షణమే ప్రథమ చికిత్స చేశారు. అనంతరం అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి, వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రాజకీయ నాయకురాలిగా కాకుండా డాక్టరుగా కూడా సేవలందిస్తూ, ఎన్నో ప్రాణాలు కాపాడిన డా. కావ్య ఈ ఘటనలో మానవతా దృక్పథాన్ని మరోసారి నిరూపించారు. ఇదే తరహాలో గతంలోనూ తన కాన్వాయ్‌ను ఆపి రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స చేసి, ఆసుపత్రికి చేర్చిన ఘటనలు ఉన్నాయి. ఈ సంఘటనపై ప్రజల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక బట్టల బజార్ నివాసి పోలా గౌరీ శంకర్ (89) అనారోగ్యంతో మరణించగా వారి కుమారులు లక్ష్మణరావు, మధుసూదన్ వారి అల్లుడు ఉమాపతి సమాజ హితం కోరి నేత్రదానం చేయడానికి అంగీకరించగా "" తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా నేత్రదానం కార్నియా సేకరించారు. గౌరీశంకర్ నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపునిచ్చిన వారయ్యారు. కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపి నేత్రదాన సర్టిఫికెట్ అందజేశారు. మరణానంతరం నేత్రదానం చేసి ఇద్దరి అంధులకు చూపునిద్దాం, నేత్ర వైద్య విద్యకు తోడ్పడుదాం,, సామాజిక బాధ్యత నెరవేర్చుకుందామని అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. వివరాలకు 8790548706, 9490133650 సెల్ నెంబర్లను సప్రందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు,అసోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజేంద్ర ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు, రాజు, సభ్యులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** పేద ప్రజల కష్టాలను గుర్తించి, వారి సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో ని రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడియం హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 42మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 42లక్షల 04వేల 872రూపాయల విలువగల చెక్కులను అలాగే 13మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 9లక్షల 36వేల 500రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఒక్క రఘునాథపల్లి మండలంలోనే ఏడాదిన్నర కాలంలో 400మంది లబ్ధిదారులకు సుమారు 4కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డీవో, తహసీల్దార్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాతలకు దాన బస్తాల వితరణ



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు గోశాల గోమాతలకు హైదరాబాద్ లో నివాసం ఉంటున్న హెచ్ఎండీఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవల్ల గురువయ్య వనజ దంపతులు గురువయ్య తల్లిదండ్రులైన దేవల్ల సారమ్మ ఎల్లప్ప దంపతుల జ్ఞాపకార్థం శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా గురువయ్య కుటుంబ సభ్యుల పేరున ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, గణపురం :** మండలంలోని బురకాయల గూడెం గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీ శుక్రవారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా భోగం సాయిలు, ఉపాధ్యక్షులుగా ఖాళీయే శ్రీ బాబు, ప్రధాన కార్యదర్శిగా మునగాల దయాకర్, సహాయ కార్యదర్శి గా బూర సుమన్, కోశాధికారిగా దామా భువనేష్ లు ఎన్నికయ్యారు. కాగా కార్యవర్గ సభ్యులుగా పి శివకృష్ణ, అఖిల్, కే లక్ష్మి, పి.భాస్కర్, కే.జంబి, టి.చుక్కయలు ఎన్నికైనారు. ఈ ఎన్నికలను మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, మాజీ ఎంపీటీసీ కాలియా సాగర్, మత్స్య సంఘం మాజీ అధ్యక్షుడు మునగాల రమేష్ నిర్వహించారు.

## బస్ స్టేషన్ పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** జీడబ్ల్యూఎంసీ 16వ డివిజన్ పరిధిలోని జాన్ పాక్ ప్రాంతంలో జరుగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్, కల్వర్ట్ నిర్మాణ పనులను వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం, వరంగల్ నగరంలో ప్రతిపాదిత నూతన బస్ స్టేషన్ ప్రాజెక్టు ప్రాంగణాన్ని సందర్శించి, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తోందని దృష్టిలో పెట్టుకుని, అన్ని పనులను వేగంగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలానికి చెందిన అనంతారం గ్రామంలో ఇటీవల మృతిచెందిన గ్రామ మాజీ సర్పంచ్ మేకిరి సుశీలను స్మరించుకుంటూ, నేడు వారి నివాసానికి వెళ్లిన నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు అరూరి రమేష్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా ఆయనతో పాటు పాల్గొన్నారు.

# సంఘటిత హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యం

◆ 11 రోజులు సాగిన హిందూ బాల సంస్కార శిక్షణ

**వరంగల్ వాయిస్, జనగామ :** సంఘటితమైన, చైతన్యవంతమైన హిందూ సమాజ నిర్మాణమే లక్ష్యమని హిందూ బాల సంస్కార శిక్షణ వర్గ నిర్వాహకులు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మోహనకృష్ణ భార్గవ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హిందూ బాల సంస్కార శిక్షణ సమారోప్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజ మహేంద్ర నాయక్, ప్రముఖ సైకాలజిస్ట్, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, వీహెచ్ పీ వరంగల్ విభాగ్ కార్యదర్శి నందాల చందర్ బాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 125మంది విద్యార్థులు, వందకు పైగా తల్లిదండ్రులు పాల్గొన్నారు. 12 నుంచి 22 వరకు పదకొండు రోజుల పాటు శిక్షణలో ప్రతీరోజు వందకు పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక, చారిత్రక, నైతిక విషయాలను, భారతీయ వైభవం, మహనీయుల చరిత్రలు వంటి ఎన్నో అంశాలను బోధించారు. ఈ కార్యక్రమానికి ముగింపుగా సమారోప్ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరిపారు. విద్యార్థులతో కూచిపూడి నృత్య ప్రదర్శన, శ్లోక పఠనం, గీతాలాపనలు, జ్యోతి ప్రజ్వలన వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో శిక్షణకు సంబంధించిన ప్రశ్నోత్తరాలు, తదుపరి తల్లిదండ్రులతో ముఖాముఖి స్పందన, శిక్షణ ద్వారా పిల్లల ఏర్పడిన మార్పుపై చర్చ జరిపారు, మాతృదేవో భవ పితృదేవో భవ అంటూ ప్రతీరోజు పాద నమస్కారం చేస్తున్నారని తల్లిదండ్రులు భావోద్వేగానికి లోనయ్యారు, ఎంతో



సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మహేంద్రనాయక్ మాట్లాడుతూ విద్యార్థులను బాల్యంలోనే సన్మార్గంలో సత్యం ధర్మం వైపునకు నడిపేందుకు మార్గనిర్దేశన చేయడం ద్వారా సంస్కారవంతైన నవ సమాజాన్ని నిర్మాణం చేయగలమన్నారు. ప్రతీ రోజు ఒక ప్రముఖ వక్తతో సందేశం, బోధన అందించామని, సభ్యులు చిలువేరు హర్షవర్ధన్, మైలారం శ్రీనివాస్, ఉల్లెంగుల రాజు, ఝాన్సీ, లావణ్య, అంబటి బాలరాజు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కఠోర శ్రమ చేసారని, విద్యార్థుల తల్లిదండ్రులు, దేవాలయ కమిటీ అందరి సహకారంతోనే ఇంతటి విజయం సాధించగలిగామని నిర్వాహణ సభ్యులకు, దేవాలయ కమిటీకి, పాల్గొన్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలారం శ్రీనివాస్, చిలువేరు హర్షవర్ధన్, ఉల్లెంగుల రాజు, ఝాన్సీ, అంబటి బాలరాజు, పాశం శ్రీశైలం, యెలసాని కృష్ణమూర్తి, కుందారపు బైరునాథ్, కూచిపూడి కిరణ్ ఆచార్య, నాగరాజు రెడ్డి, ఉమాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, అకివేలు, జ్యోతి, వరలక్ష్మి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాల్లో స్నానమాచరించిన ఎమ్మెల్యే దొంతి



**వరంగల్ వాయిస్, నర్సంపేట:** దక్షిణ భారతదేశంలో త్రివేణి సంగమంగా పేరుగాంచిన కాళేశ్వరం సరస్వతీ పుష్కర ఉత్సవాల్లో నేడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పుష్కర స్నానానికి ముందు నదీ తీరాన దీపారాధన నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దేవాలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**వరంగల్ వాయిస్, దుగ్గొండి:** మండలంలోని వెంకటాపురం గ్రామం బీసీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోర్కటి నర్సయ్య-ప్రేమలత దంపతుల కుమార్తె శ్రీలత, అజయ్ తో జరిగిన వివాహ మహోత్సవంలో నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్, నియోజకవర్గ యువత కన్వీనర్, మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీ, గ్రామ పార్టీ అధ్యక్షులు సహా అనేక మంది పార్టీ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణానికి కార్యాచరణ

◆ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం
◆ పాల్గొన్న మంత్రి పొన్నం,ఎమ్మెల్యే నాయిని

**వరంగల్ వాయిస్, ఎల్కతుర్తి :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా భీమదేవరపెల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాల్లో పాల్గొన్నారు. ఈ సమావేశాలకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మక్సుద్ అలీ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపట్టినట్టు తెలిపారు. పార్టీ కోసం శ్రమించే వారికి బాధ్యతలు అప్పగించాలనే ఆలోచనతో, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తల అభిప్రాయం అవసరమని పేర్కొన్నారు. అన్ని సామాజిక





వర్గాలను సమానంగా ప్రాతినిధ్యం కల్పిస్తూ కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని, గతంలో పార్టీలో ఎక్కువకాలం సేవలందించినవారు కొత్తవారికి అవకాశాలు కల్పించాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలలో ఆసక్తి లేని వారిని పక్కన పెట్టి, ఉత్సాహవంతులను నాయకత్వ స్థానాల్లోకి తీసుకురావాలని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్, మండల పార్టీ, గ్రామ శాఖ అధ్యక్షుల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తల పాత్ర కీలకమని, త్యాగభరితంగా పనిచేసిన వారికి మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో గౌరవస్థానాలు లభిస్తాయని చెప్పారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, రానున్న ఎన్నికల్లో విజయాలను సాధించే దిశగా నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సమావేశాల్లో ఇరు మండలాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
శుక్రవారం 23 మే 2025
7




## కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం

డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. ‘ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై ’భగవద్గీతలోని ’కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన’ అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు‘ అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇ□ాఅక్ష) మెమోరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.



## రాఘవేంద్రుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు

నా గురూజీ అంటూ విషెస్ తెలిపిన అల్లు అర్జున్ టాలీవుడ్ దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు పుట్టినరోజు సందర్భంగా సినీ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా తన గురువుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా వేదికగా అల్లు అర్జున్ ఒక పోస్ట్ చేస్తూ, ‘నా గురుజీ రాఘవేంద్రరావు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు! నా మొదటి దర్శకుడు. నన్ను సినిమాల్లోకి పరిచయం చేసిన వ్యక్తి. ఈ జీవితాంతం రుణపడి ఉంటానని అల్లు అర్జున్ పేర్కొన్నారు. ఈ పోస్ట్‌తో పాటు రాఘవేంద్రరావుతో కలిసి ఉన్న ఫోటోను కూడా అల్లు అర్జున్ పంచుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది. అల్లు అర్జున్‌ను 2003లో విడుదలైన ’గంగోత్రి’ సినిమాతో రాఘవేంద్రరావు తెలుగు తెరకు పరిచయం చేశారు. ఈ చిత్రం మంచి విజయం సాధించి, అల్లు అర్జున్ సినీ కెరీర్‌కు బలమైన పునాది వేసింది. తన తొలి చిత్రాన్ని తెరకెక్కించి, తనను హీరోగా నిలబెట్టినందుకు రాఘవేంద్రరావుపై అల్లు అర్జున్ ఎప్పుడూ గౌరవాన్ని, కృతజ్ఞతను వ్యక్తం చేస్తుంటారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు మరోసారి వారి మధ్య ఉన్న గురు–శిష్య బంధాన్ని స్పష్టం చేశాయి.



## తదుపరి ఎవరంటూ..



’సూపర్ స్టార్’ మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్ట్స్ ప్రాజెక్ట్‌ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫ్టర్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్ట్స్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి.

## డైరెక్టర్ బాబీకి చిరు కానుక



మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. ’చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుబతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా’ అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.

# ఈపాస్ మిషిన్ల ద్వారానే ఎరువుల విక్రయాలు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- జిల్లాలో 171 మిషిన్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త ఎల్1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీలర్లందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఈపాస్ మిషన్ల స్థానంలో కొత్త ఎల్1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజు 171 ఈపాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. 'ఈ–పాస్ మెషిన్ల'తో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని సూచించారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కె.దామోదర్ రెడ్డి, జి.నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్, టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి, కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్, సుమన్ రెడ్డి, కోరమండల్ కంపెనీ సిబ్బంది, వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

# 210 కిలోల ఎండు గంజాయి పట్టివేత

- దీని విలువ రూ.1.05 కోట్లు
- పోలీసుల అదుపులో నలుగురు
- పరారీలో మరో ముగ్గురు



**వరంగల్ వాయిస్, క్రైం :** ఆంధ్రప్రదేశ్ లోని అడవి అన్నవరం నుంచి అక్రమంగా 210.760 కిలోల ఎండు గంజాయిని హైదరాబాద్ తరలిస్తుండగా ఉర్సు గుట్ట ప్రాంతంలో ఉదయం 8 గంటల ప్రాంతంలో నింధితులను అదుపులోకి తీసుకున్నట్లు వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు వెల్లడించారు. దీని విలువ సుమారు 1.05 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. ఈ వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో డీఎస్పీ కె.సైదులు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని అడవి అన్నవరం గ్రామానికి చెందిన విరోధుల శ్రీను ఎండు గంజాయిని ట్రాక్టర్ లో తీసుకొని ఖమ్మం చేరుకున్నాడు. అక్కడ గుగులోతు భాస్కర్ అలియాస్ స్వామి, కేతావత్ రాము నాయక్, కొర్ర వినోద్ కుమార్ లతో జతకలిశాడు. నలుగురు కలిసి మరిపెడ, తొర్రూరు మీదుగా హైదరాబాద్ లో అమ్మడానికి వెళ్తుండగా అత్యంత నమ్మదగిన సమాచారం మేరకు ఇన్ స్పెక్టర్ రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సై రాజు తన సిబ్బందితో శుక్రవారం ఉదయం ఉర్సు గుట్ట జంక్షన్ సమీపంలో ఉన్న ట్రాక్టర్ పై దాడులు నిర్వహించి అందులో ఉన్న 105 ఎండు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ తోపాటు దీనికి పైలట్ గా ఉన్న మారుతీ షిఫ్ట్ కారుతోపాటు ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశారు. అయితే గుగులోతు భాస్కర్, కేతావత్ రాము నాయక్, కొర్ర వినోద్ కుమార్ లపై గతంలో కూడా గంజాయికి సంబంధించిన కేసులు నమోదుకావడంతోపాటు జైలుకి కూడా వెళ్లారన్నారు. వీరితో పాటు ఉన్న మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ కె.సైదులు తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఇన్ స్పెక్టర్ రవీందర్, ఎస్సైలు శ్రీకాంత్, రాజు, మొగిలి, హెడ్ కానిస్టేబుల్స్ రంగయ్య, నిరంజన్, సోమలింగం, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఎ.రాజు, కె.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, ఎం.రాజేష్, పి.విజయ్, రహీం, కుమారస్వామి, సంపత్, సతీష్, సునీల్ లను డీఎస్పీ అభినందించారు.

# వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలి

- సీడీఎంఏ డాక్టర్ టీకే శ్రీదేవి
- మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని సీడీఎంఏ డాక్టర్ టీకే శ్రీదేవి అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్త మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో వందరోజుల ప్రణాళిక అమలు తీరుపై హైదరాబాద్ నుంచి ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో సీడీఎంఏ పాల్గొని సమర్థవంతంగా అమలు పరచుటకు తన సూచనలు చేశారు. నగరం నుంచి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ మున్సిపాలిటీలో అమలు చేయనున్న వంద రకాల సేవలు ప్రజలకు చేరువ చేయడానికి మున్సిపల్ కార్పొరేషన్లలో బ్రాండ్ అంబాసిడర్ల ద్వారా సూచించిన కార్యక్రమాలపై విస్తృత ప్రచారాన్ని కల్పించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చూడడం, అమృత్ మిత్ర పథకంలో భాగంగా మెప్మా సిబ్బంది పార్కులతో పాటు జంక్షన్ ను గుర్తించడం, భువన్ ద్వారా నమోదు చేసిన ప్రాపర్టీస్ ను తనిఖీ చేయడం, ఎకో ఫ్రెండ్లీ సేవలు అందించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నియంత్రించడం, ఎన్జీవోలు, మెప్మా అధికారులు సమన్వయంతో సూచించిన వంద రోజుల కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సీడీఎంఏ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, హెచ్ఓ రమేష్, ఈఈలు రవికుమార్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా బడిబాట

- విద్యార్థుల నమోదు పెంచడమే లక్ష్యం
- హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని, తహసిల్దార్, ఎంపీడీఓలు, ఎంఈఓలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓలు సమావేశాన్ని నిర్వహించుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో బడిబాటపై అవగాహన కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 6వ తేదీ నుంచి వివిధ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రగతిలో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కంప్యూటర్ విద్యా బోధన ద్వారా మెరుగుపరిచే విధంగా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలను పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ప్రభుత్వ, కేజీబీవీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాలలకు అవసరమైన వసతుల కల్పన విషయమై ఎంపీడీఓల దృష్టికి తీసుకెళ్లి ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# జీపీఓ పరీక్షకు విస్తృత ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఇస్లామీయ జూనియర్ కళాశాలలో ఎగ్జామ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రామపాలన అధికారులు (జీపీఓ) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జీపీఓ పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.
వరంగల్ లోని ఇస్లామీయ జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్ వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డీఆర్ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్ఓ ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుధ్యం పనుల కేటాయింపులు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయలక్ష్మి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డీఎంహెచ్ఓ సాంబశివరావు, ఎన్పీడీసిల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com